# ఉత్తమసేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రం

### మంత్రి, కలెక్టర్, చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న ఏపీఎం



**కావలి : పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 16**

79వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన కావలి మండల ఏపిఎం పివి కృష్ణారావు కి రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగులూరి నారాయణ మరియు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పిడి. నాగరాజు కుమారి, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# అత్యద్భుతం.. తిరంగా సంబరం

## కావలిలో అట్టహాసంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

## ఉప్పొంగిన దేశభక్తి.. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.







**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 16**

కావలిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఒకపక్క సాంస్కృతిక కార్యక్రమాలు, మరోపక్క విద్యార్థుల కేరింతల నడుమ జాతీయ జెండా రెపరెపలాడింది. కావలి మున్సిపల్ కార్యాలయం, కావలి ఆర్డీవో కార్యాలయంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అడుగడుగునా దేశభక్తి పెంపొందించేలా జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంత్రముగ్ధులయ్యారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు జాతీయ జెండాలు చేతబూని ర్యాలీగా వెళ్లిన నేతలకు విద్యార్థులు పట్టణ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదికపై వేసిన దేశభక్తి కార్యక్రమాలు చూపర్లను కట్టిపడేశాయి. అనంతరం కావలి ఐకానిక్ ప్లేస్ అయిన సెల్ఫీ పాయింటును ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. సెల్ఫీ పాయింట్ విశేషాలను ఎమ్మెల్యే ఎంపీకి వివరించారు. అనంతరం వేదిక పైకి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి 100 అడుగుల స్థూపం పై ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా రెపరెపలాడుతుండగా విద్యార్థులు, పట్టణ ప్రజలు హర్షధ్వానాలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కావలిలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా స్థాయిని తలపించాయని, ఎర్రకోటపై జెండా రెపరెపలాడిన విధంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. కావలి పట్టణానికి ప్రత్యేక గుర్తింపుని చేస్తూ ఐకానిక్ ప్లేస్ ను ఏర్పాటు చేసి ఐ లవ్ కావలి అంటూ సెల్ఫీ పాయింట్ని తీర్చిదిద్దిన ఎమ్మెల్యేను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలో భారతదేశాన్ని మూడవ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఆపరేషన్ సింధూర్ చేపట్టి భారత సైనిక శక్తిని చాటి చెప్పారని పేర్కొన్నారు. ఈనాటి చిన్నారులే రేపటి దేశ భవిష్యత్తు అని యువత భారతదేశ చరిత్రను, పరాక్రమాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎందరో త్యాగధనుల ఊపిరే ఈనాటి స్వాతంత్రం అని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశాన్ని అభివృద్ధి పథకం అడుగుతున్న ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమం ద్వారా పేదలను పేదరికం నుంచి బయటపడేసేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు పేదలను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశభక్తి ఉప్పొంగేలా కావలిలో చేపట్టిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతోమంది పోరాట వీరులు రక్తదారులతో స్వాతంత్రం సిద్ధించిందని ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సిపాయిల తిరుగుబాటుతో ప్రారంభమైన స్వాతంత్ర ఉద్యమం 1947 ఆగస్టు 15న సిద్ధించిందని మూడు కోట్ల మంది ప్రాణాలు అర్పిస్తే ఇది సాధ్యమైంది అన్నారు. జాతీయ జెండా రూపొందించిన పింగళి వెంకయ్యకు నెల్లూరు తో కావలితో ప్రత్యేక అనుబంధం ఉందని అలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామికంగా కావలి అభివృద్ధి చెందుతుందని, యువతకు భారీగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పిన విధంగా కావలి కనకపట్నం కాబోతుందని తెలిపారు. స్వచ్ఛ కావలి దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. త్రాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా, ఇంటింటికి నీరు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. పెద్ద పవన్ ఫై ఓవర్ బ్రిడ్జి స్థానంలో అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్నామని, కచేరి మిట్ట ఫైర్ స్టేషన్ రోడ్డులోని రైల్వే లైన్ పై ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా కావలిని అభివృద్ధి చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. దేశ రక్షణలో నిరంతరం శ్రమిస్తున్న సైనికులకు ఆయన సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతన కార్పొరేషన్ చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, కావలి పట్టణ టిడిపి అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జనసేన కావలి నియోజకవర్గ ఇంచార్జి అలహరి సుధాకర్, టిడిపి నేతలు గుంటుపల్లి రాజ్ కుమార్, బీద గిరిధర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, నేతలు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, జనసేన నాయకులు గుడిహరి రెడ్డి, టిడిపి కావలి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆగ్రోస్ చైర్మన్ మాలేపాటి



**కావలి పెన్ పవర్ ఆగష్టు 15**

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయం నందు త్రివర్ణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాలేపాటి సుబ్బనాయుడు మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో భాగంగా ఆగ్రో సంస్థను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని, అలాగే కార్యాలయ సిబ్బంది కూడా ఇది నిర్వహణలో ఎలాంటి జాప్యంలో కుండా పనులను సక్రమంగా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అందరికీ స్వీట్లు పంచిపెట్టి రాబోయే 80 స్వతంత్ర దినోత్సవానికి సమస్యను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు మరింత ఘనంగా ఈ వేడుకలు నిర్వహించే అవలని తమ ఆశ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ మరియు వైస్ చైర్మన్ ఎండి ఎస్ ఢిల్లీ రావు, జిల్లా మేనేజర్ నాగ మురళి, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాంసం దుకాణాలపై కొరడా రుళ్ళిపించిన ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు





**కావలి పెన్ పవర్ ఆగష్టు 15**

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కావలి పట్టణంలో మాంసం దుకాణాలు యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ముందుగానే మున్సిపాలిటీ అధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ దుకాణదారులు యదేచ్ఛగా మాంసాన్ని అమ్ముతున్నట్లు తెలుసుకున్న కావలి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఒక్కసారిగా ఆ దుకాణాల మీద కొరడారుళ్ళి పించారు. ఉన్న మాంసాన్ని తీసుకొని రోడ్డుమీద నిర్వీర్యం చేయడం జరిగింది. ఆగస్టు 15వ తేదీన స్వతంత్రం వచ్చిన సందర్భంగా ఒక్కరోజేనా షాపులు మూసివేసి ఉండలేరా అని దుకాణ యజమాలనుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మరల ఇటువంటి చర్యలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవ చేయడానికి రాజకీయలలోకి వచ్చా...

### అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు నిర్ణయం.....

### ప్రశాంతమ్మ స్ఫూర్తి -దొడ్ల మల్లికార్జున్.

**ఇందుకూరుపేట పెన్ పవర్ ఆగస్టు 15:**

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారంకుడితిపాలెం గ్రామంలో ఉన్న గవర్నమెంట్ పాఠశాలలో పిల్లల తో కలిసి టిడిపి నాయకులు పాల్గొని జాతీయ పథకం ఎగురావేయడం జరిగింది. జండా ఆవిష్కరణ అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రశాంతమ్మస్ఫూర్తి తో స్థాపించినఅమ్మ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు స్కూల్ కిట్స్ మరియు స్నాక్స్ బాక్స్ లు అదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షులు అప్పాని శ్రీనివాసులు,టిడిపి మండల కార్యదర్శి షైక్ ఇస్మాయిల్ , విద్య కమిటీ ఛైర్మెన్ అప్పాని లావణ్య , వైస్ ఛైర్మెన్ గుమ్మడి.హరి బాబు ,మరియు టిడిపి నాయకులు పొన్నాడ వీరారెడ్డి, వలుమూడి చెన్నయ్య, గుమ్మడి పరందమయ్య, యల్లం శ్రీనివాసులు, బెజవాడ. సుధాకర్ రెడ్డి, శేషరెడ్డి, రెడ్డి,పులి వీరయ్య,అల్లభక్షు, భూదురు వెంకయ్య, 277 క్లస్టర్ ఇంచార్జి ఈరి ప్రవీణ్ కుమార్,276 కో కన్వీనర్ షైక్ ఆఫ్రిద్, సూరి సుధీర్, షైక్ రామ్మోహన్,స్కూల్ స్టాఫ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జొన్నవాడ దేవస్థానంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**బుచ్చిరెడ్డిపాలెం ,పెన్ పవర్ ఆగస్టు 15**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి తాయి దేవస్థానంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఆలయ కార్య నిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.ముందుగా ఆలయ అర్చకులు జాతీయ పతాకానికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహకులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంతోమంది త్యాగ ఫలితమే ఈరోజు మనం ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం: కావలి తాసిల్దార్ శ్రవణ్ కుమార్.

**కావలి పెన్ పవర్ ఆగష్టు 15**

79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కావలి పట్టణములు వాళ్ల వాళ్ల ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణంలో తాసిల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది మరియు రూరల్ పోలీస్ సిబ్బంది తో కావలి తాసిల్దార్ శ్రావణ్ కుమార్ కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు అనంతరం తాసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, దేశం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించి స్వతంత్రంగా మన భారతదేశం ఉండాలని స్వతంత్రంగా జీవించాలని స్వతంత్రంగా మనం పండించే ఉత్పత్తి చేసే వస్తువులను ధాన్యాన్ని సొంతంగానే అమ్ముకొని వచ్చే లాభాన్ని మన దేశం కోసం ఉపయోగపెట్టాలని ఉద్దేశంతో బ్రిటిష్ పరిపాలన నుంచి మేధావులు యుద్ధ వీరులు అమరజీవులై ఎంతోమంది త్యాగ ఫలితం మనకు భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని, ఆగస్టు 15వ తేదీన మనం త్రివర్ణ పతాకాన్ని కింద నుంచి లాగి పైన కట్టడం జరుగుతుంది, అంటే స్వతంత్రానికి గుర్తుగా ఈ త్రివర్ణ పతాకం పైకి కడతారని, అదే గణతంత్ర దినోత్సవం అంటే పైన కట్టిన త్రివర్ణ పతాకంను ఆవిష్కరించడం అంటే సంపూర్తిగా భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని తెలిపారు. కాబట్టి ప్రజలు భారత దేశంలో ఎంతోమంది త్యాగ ఫలితం ఈ స్వతంత్రం రావడం అని త్యాగమూర్తులను మనం జ్ఞాపకం చేసుకోవటం మంచిదని తెలిపారు.







అనంతరం స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన జనిగర్ల మహేంద్ర యాదవ్

### పార్టీ కండువా కప్పుతున్న ఎంపీ వేమిరెడ్డి



**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 16**

కావలి పట్టణానికి చెందిన పలువురు వైసిపి ముఖ్య నాయకులు శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ తోట శ్రీహరి, 3వ వార్డు మాజీ కౌన్సిలర్ సమాధి రవి, పల్లపు కొండలు, కస్య మల్లికార్జున, మామిడాల మధుమోహన్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. కావలి మున్సిపాలిటీలో 40 కి 40 వార్డు స్థానాలు గెలిచి కావలి మున్సిపాలిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి బహుమతిగా ఇచ్చే విధంగా కృషి చేద్దామని వారికి తెలిపారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే వారికి తెలిపారు.

# 17 కోట్లతో చేపట్టనున్న కావలి ట్రంకు రోడ్డు విస్తరణకు శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే







**కావలి పెన్ పవర్ ఆర్సీ ఇంచార్జ్ ఆగస్టు 16**

కావలి ప్రాంతం కనకపట్టణంగా మారుతోందని, అనేక కార్యక్రమాలతో అభివృద్ధి దిశగా సాగుతుందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని %శ్రీక- 167ఔస్త్ర% లో భాగంగాట్రంక్ రోడ్డు విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.17 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తో కలిసి ఎంపీ వేమిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కావలి పట్టణం చాలా అభివృధి చెందుతోందని, అభివృద్ధికి సమాంతరంగా రహదారులు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కావలి టౌన్ లో ట్రాఫిక్ విపరీతంగా ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి.. సమస్యను తన దృష్టికి తెచ్చిన వెంటనే కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి నిధులు కోరామన్నారు. అడిగిన వెంటనే ఆయన స్పందించి 17.06 కోట్లు విడుదల చేశారని చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అనుకున్నది సాధించేంతవరకు నిద్రపోడనీ, కావలి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే కోట్ల రూపాయల అభివృధి పనులు ప్రారంభించారని చెప్పారు. కావలి పట్టణాన్ని అభివృద్ధి చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, కావలి నియోజకవర్గ జనసేన ఇంచార్జి అలహరి సుధాకర్, జనసేన నాయకులు గుడి హరి రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**ఇందుకూరుపేట పెన్ పపవర్, ఆగస్టు15**

ఇందుకూరుపేట మండలం, నరసాపురం లోని యం వి ఆర్ ఆర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి .పాఠశాల క్రీడామైదానం మొత్తం జాతీయ పతాకాలతో అందంగా ముస్తాభూ మరియు స్వాతంత్ర దినోత్సవం బ్యానర్ ను ప్లాస్టిక్ రహిత అనే నినాదం తో గుడ్డపై రాయించి బ్యానర్ ను కట్టి పాఠశాలను అందముగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్ తన సొంత నిధులతో తయారు చేయడం తో పాఠశాల కు స్వాతంత్ర దినోత్సవ శోభ ఉట్టి పడింది.ఈ వేడుకకు పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు,ముఖ్య అతిధులుగా వచ్చిజాతీయ పతాకాన్నిఎగుర వేసారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే నృత్యాలు,ఆటల పోటీలలో గెలిచినా విద్యార్థులకు బహుమతులు, డ్రగ్స్ పై నిర్వహించిన పోటీలలో గెలిచినా విద్యార్థుల కు బహుమతులు, చివరిగా విద్యార్థుల కు స్వీట్స్ పంచడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నాగేశ్వరావు , కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్, పాఠశాల సిబ్బంది, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నారాయణ స్కూల్ నందు ప్రిన్సిపల్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో 79 వ స్వాంతంత్ర దినోత్సవ వేడుకలు



**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 15 :**

ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ సతీమణి మరియు తేజో భారతి సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలు కోలా విశాలాక్షి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నారాయణ స్కూల్ యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికి, దీపారాధన కార్యక్రమంతో మొదలు పెట్టి, జెండా వందన కార్యక్రమం చేయించారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య విద్యార్థులనిద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ నందు గాంధీ జయంతి, ఆగష్టు నందు స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు మరియు జనవరి నందు ఘనతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటూ మన స్వాతంత్ర సాధకుల యోధులను స్మరించుకుంటున్నామని విద్యార్థులు దగ్గర మరొక్కసారి గుర్తు చేసుకున్నారు.అదేవిధంగా ముఖ్య అతిధి కోలా విశాలాక్షి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ముఖ్యంగా చదువులలో పోరాట స్ఫూర్తి ని తీసుకోవాలని, అదేవిదంగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ పరీక్షలలో ప్రతిభ కనపరచిన వారికి సర్టిఫికెట్ ఇచ్చి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు న్యాయవాది, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ ఎస్.ఆర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు మరియు ఏ.జి.ఎం శ్రీనివాసులు ఆర్.ఐ కిరణ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం

**పెళ్లకూరు ఎస్సై కె.నాగరాజు**



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 15**

ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛ-స్వాతంత్ర్యం అనుభవిస్తున్నామని పెళ్లకూరు ఎస్సై కె. నాగరాజు అన్నారు.79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్లకూరు పోలీస్ స్టేషన్ కార్యాలయం ఆవరణలో ఎస్సై కె. నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. కరోనా నేపథ్యంలో స్వాతంత్ర వేడుకలను నిరాడంబరంగా జరుపుకుంటున్నామని చెప్పారు. అనంతం విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగమూర్తులను స్మరించుకోవడం అందరి కర్తవ్యమని, దేశంలో అమలవుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థ రాజ్యంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కమిటీ కార్యదర్శిగా కంఠ ఉదయ్ కుమార్ నియామకం







**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 15**

పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే కంఠా ఉదయ్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల రాజు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరాజ్ భాష, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, మున్నా రాయల్,సుందరరామిరెడ్డి,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్,యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి కంఠా ఉదయకుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య,డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ శంకర్, ప్రసాద్ మేస్త్రి,సాగిర బి,ఫజల్,ఆర్మార్డ్ శంకర్,ఆర్మార్డ్ ముత్తు,కోళ్లూరు హరినాయుడు, కంచి గురవయ్య, ఆరిఫ్,వయ్యాల మనోహర్ రెడ్డి, లీలా కుమార్, ఆశా కిరణ్, పెరుమాళ్ చౌదరి,మొగరాల గణేష్,నారాయణ,యుగంధర్ రెడ్డి, టైలర్ శ్రీను,ఆర్ట్ మణి, అప్పిని సుధాకర్,ఆర్మార్డ్ హేమంత్,ఆర్మార్డ్ కార్తీక్, జీవీకే రెడ్డి, జొన్నలగడ్డ రవి, యాకూబ్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకుడు పెళ్లకూరు తహసీల్దార్



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 15**

పెళ్లకూరు మండలంలో మండల రెవెన్యూ అధికారిగా పనిచే స్తున్న సిహెచ్ హరికృష్ణ కు తన విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించారు , ఈ సేవలను పురస్కరించుకునీ శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు రెవెన్యూ శాఖ మంత్రి ఆనం .రామనారాయణ రెడ్డి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మండలంలో పలువురు నాయకులు, అధికారులు ఆయనకు అభినందనలు ,ప్రశంసలు వర్షం కురిపించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లంలో" "యువతేజం ట్రస్ట్" ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 15**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలో 1200 అడుగుల "జాతీయ జండాను" ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు. ధన్యవాదాలు తెలిపిన నిర్వాహకులు.

# స్త్రీశక్తి పథకం మహిళలకు ఓవరం

## ఉచిత బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 15:**

ప్రతీ పేద మధ్యతరగతి మహిళకు స్త్రీశక్తి పథకం ఓ వరము లాంటిదని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా చేపట్టిన స్త్రీశక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో కూటమి నాయకులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళలకు ఆయన ఉచిత బస్సు టికెట్లను అందజేసి వారితో కలసి కొంత దూరం ప్రయాణించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మీడియాతో ఆయన మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లోభాగంగా మహిళలకు ఇచ్చిన స్త్రీశక్తి ఉచిత బస్సుప్రయాణం హామీని నెరవేచ్చిందన్నారు. స్త్రీశక్తి ఉచిత బస్సుప్రయాణం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు,బాలికలు ట్రాన్స్జెండర్లుఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించారన్నారు. పల్లెవెలుగు,అల్ట్రా పల్లెవెలుగు,సిటీ ఆర్డినరీ,ఎక్స్ప్రెస్, మెట్రోఎక్స్ప్రెస్ నందు ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. స్త్రీశక్తి పథకం కింద ఉచిత బస్సుప్రయాణం సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు మహిళలు ఆధార్, ఓటర్,రేషన్ కార్డులను ఐ.డి.ప్రూఫులుగా చూపిస్తేచాలు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా బస్సు ప్రయాణం చేయవచ్చున్నారు. స్త్రీశక్తి పథకం అములుకు నెలకు రూ.162 కోట్లు అనగా ఏడాదికి దాదాపు రూ.1,942 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో రోజుకు దాదాపు 26.95 లక్షల మందికి లబ్ది చేకూరనుందని వివరించారు.స్త్రీశక్తి పథకం ఉచిత బస్సుప్రయాణం అమలులో మహిళా కండక్టర్లకు బాడీ కెమెరాలు మరియు బస్సులలో సీసీ కెమెరాలు అమర్చడం ద్వారా మహిళల, బాలికల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆనందం వ్యక్తం చేసారు. ఉద్యోగానికి,ఇతర పనులకు బయటకు వెళ్లే మహిళలకు,స్కూల్ కి స్కూలుకు వెళ్లే బాలికలకు బస్ ఛార్జీల భారం తప్పింది. మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తోన్నదని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్త్రీశక్తిపథకం ప్రతీ పేద,మధ్యతరగతి మహిళకు ఇది వరము లాంటిదిగా అభివర్ణించారు.రాష్ట్ర వ్యాప్తంగా 74 శాతం బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్క మహిళ ఆదరించాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన స్త్రీశక్తిపథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతీ నెలకు 1000 నుండి 3000 రూపాయల ఆదా అవుతుందని పేర్కొన్నారు.ఇంత పెద్ద పథకం అమలు చేయడం ఆర్థికంగా కష్టమని తెలిసి, మహిళల కోసం ముందుకు వచ్చి స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడంతో రాష్ట్రంలోని ప్రతీ మహిళా హృదయం నేడు ఆనందంతో నిండిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు ఆర్టీసీ అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## ఆర్థిక సంక్షోభంలో కూడ సూపర్ సిక్స్ పథకాలు అమలు

**ప్రతి మహిళ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి**

**ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**



**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 15**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన స్రి శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ నందు స్థానిక శాసన సభ్యురాలు నెలవల విజయ శ్రీ జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న అటు సంక్షేమాన్ని, ఇటు అభివృద్ధిని సమపాళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని నెలవల విజయశ్రీ తెలియజేశారు. ప్రతిపక్షాలు సూపర్ సిక్స్ పథకాలపై హేళన చేస్తున్న చంద్రబాబు నాయుడు మాత్రం ఇచ్చిన ప్రతి ఒక్క హామీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని నెలవల విజయశ్రీ తెలియజేశారు. పై కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, విజయ నాయుడు, మాధవ నాయుడు, మరియు తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మేరీగకు ప్రముఖుల పరామర్శలు

**గూడూరు, పెన్ పవర్, ఆగష్టు 15**

ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మేరీగ మురళీధర్ తండ్రి ఆనందరావు (మరణం 14వ తేదీ) అంత్యక్రియలు శుక్రవారం రాపూరు లక్ష్మీపురం లోని స్వగృహంలో జరిగాయి. మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు నివాళులర్పించి మురళీధర్ ను పరామర్శించారు. గూడూరు నియోజకవర్గంలోని మండలాల నుంచి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సర్వేపల్లిలో త్రివర్ణ పతాక రెపరెపలు

## దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న ప్రజానీకం







**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 15**

వెంకటాచలంలోని జెడ్పీ హైస్కూలు, పీఏసీఎస్ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. సామాజిక ఆరోగ్య కేంద్రంలో సెల్ కంపెనీ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ప్రారంభించిన సోమిరెడ్డి. అనంతరం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.....ముందుగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. స్వాతంత్ర్యం కోసం పోరాటంచేసిన మహానుభావులందరినీ స్మరించుకోవడం మన బాధ్యత. మన జిల్లా వాసులైన పొనకా కనకమ్మ, ఆమంచర్ల గోపాల్ రావు, కాసా సుబ్బారావు, చతుర్వేదుల వెంకటకృష్ణయ్య , గూడూరు శేషారెడ్డి, ఏసీ సుబ్బారెడ్డి, ఇస్కా చెంచయ్య, సోమిరెడ్డి ఆదినారాయణ రెడ్డి తదితరులు స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొనడం మనందరికి గర్వకారణం. 2047 సంవత్సరంలో 100వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోబోతున్నాం.దేశం, రాష్ట్రం అభివృద్ధి విషయంలో 2047కి లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి విషయంలో మనందరం కూడా అంకితభావంతో భాగస్వాములం కావల్సిన అవసరం ఉంది.ప్రపంచ స్థాయిలో మన దేశం వృద్ధి రేటులో చాలా ముందుంది..టాప్ 3 స్థానానికి దగ్గరలో ఉన్నాం. సర్వేపల్లి నియోజకవర్గాన్ని కూడా అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చేసుకుంటున్నాం. వెంకటాచలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 2018లో ముప్పవరపు వెంకయ్య నాయుడు సహకారంతో ప్రారంభోత్సవం చేసుకున్నాం. ఆర్నెళ్ల క్రితం ఈ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సందర్భంలో వైద్యాధికారులు పలు సమస్యలను నా దృష్టికి తెచ్చారు. వెంటనే సెంబ్ కార్ప్ కంపెనీ ప్రతినిధులను సంప్రదించగా సీఎస్ఆర్ నిధులతో పలు అవసరాలు తీర్చేందుకు ముందుకొచ్చారు. ఆపరేషన్ థియేటర్ తో పాటు వెంటిలేటర్, జనరేటర్, వాషింగ్ మెషీన్, ఆరు కంప్యూటర్లు, రెండు ఏసీలు, ఐదు ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్ తదితర 22 పరికరాల కోసం రూ.52 లక్షలు ఖర్చు చేశారు. రోగులు వేచివుండేందుకు ఆస్పత్రి కమిటీ సభ్యురాలు శ్రీనితారెడ్డి కుర్చీలు ఏర్పాటు చేశారు. కార్పొరేటు ఆస్పత్రికి దీటుగా వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రం రూపుదిద్దుకోవడం చాలా సంతోషంగా ఉంది. అవసరమైన వసతులు ఉన్నాయి...అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారు..ప్రైవేటుకు దీటుగా సేవలందుతున్నాయి..ప్రజలు ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి. పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశాం. ఒక్క పొదలకూరు మండలమే కాక మనుబోలు, సంగం, చేజర్ల, కలువాయి, రాపూరు మండలాల వారికి అది ఎంతో సౌకర్యవంతంగా మారింది. డయాలసిస్ సెంటర్ లో ప్రభుత్వం ఐదు బెడ్లు ఏర్పాటు చేయగా, సెంబ్ కార్ప్ కంపెనీ మరో 3 బెడ్లు ఏర్పాటు చేసింది.పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ సెంబ్ కార్ప్ అనేక వసతులు కల్పించింది. మొత్తంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల కోసం రూ.1.95 కోట్లు ఖర్చుపెడుతున్న కంపెనీకి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఆస్పత్రుల్లో ఇంకా పలు అవసరాలు ఉన్నాయని నా దృష్టికి తెచ్చారు..ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా వ్యవహరించిన వ్యక్తి ఈ సమస్యల పరిష్కారానికి చొరవచూపకపోవడం దురదృష్టకరం అన్నారు.

## వెలుగు, ఉపాధి హామీ కార్యాలయ అధికారులకు స్వాతంత్రం రాలేదా...

### కార్యాలయాలపై కనిపించని మువ్వన్నెలజెండా




**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 15**

బ్రిటిష్ పాలకులతో పోరాటాలు సాగించి, ఎందరో స్వాతంత్ర సమరయోధులు ప్రాణాలను పణంగా పెట్టి మనకు స్వాతంత్రం వచ్చిన దినం ఆగస్టు 15,1947 సంవత్సరం, ప్రతి ఏటా భారత ప్రభుత్వం త్రివర్ణ పతాకాన్ని ప్రతి కార్యాలయాలపై ఎగురవేసి స్వాతంత్ర దినం ఓ పండుగల నిర్వహించుకోవడం గత 78 ఏళ్లుగా జరుపుకోవడం ఆనవాయితీ, కానీ తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల ప్రభుత్వ కార్యాలయాలైన వెలుగు, ఉపాధి హామీ అధికారులకు స్వాతంత్రం రానట్లుగానే ఉంది. శుక్రవారం ఆ కార్యాలయాలపై 79 స్వాతంత్రదిన వేడుక నిర్వహించి త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేయకపోవడం వారి దేశభక్తికి నిదర్శనంగా ఉంది. ప్రభుత్వ సెలవు కావడంతో ఆ రెండు శాఖల కార్యాలయాల అధికారులు ఆచూకీ కనిపించక, స్వాతంత్ర దిన వేడుక నిర్వహించకాపోతే ఏం జరుగుతుంది లే, ఎవరు చూస్తారు అన్న నిర్లక్ష్య ధోరణిలో గాలికి వదిలేశారు. నేడు ప్రతి ఇంటిపై, ప్రతి కార్యాలయం జాతీయ జెండా ఎగురవేయాలని అధికారులు పదేపదే చెబుతున్న ఈ సంఘటన చూస్తే వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉంది. ఇలాంటి నిర్లక్ష్య పు సంఘటనలు ముమ్మందు ఇలాంటివి జరగకుండా సంబంధిత జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని దేశభక్తిపై మక్కువ కలిగిన అభిమానులు కోరుతున్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన ఉప సర్పంచ్



**కావలి రూరల్ పెన్ పవర్- ఆగస్టు 15**

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కావలి రూరల్ మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి బి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఉప్పాల జాలరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ, నాయుడు రాంప్రసాద్, సచివాలయ సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం మహనీయుల త్యాగాల ఫలం - కడివేటి చంద్రశేఖర్



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 15:**

తిరుపతి జిల్లా గూడూరులో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో జాతీయ పతాక ఆవిష్కరణతో పాటు వృద్ధులకు టిఫిన్ అందజేశారు. అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది మహనీయుల త్యాగఫలమని, గత నాలుగేళ్లుగా సంస్థ వృద్ధాశ్రమంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయి రామ్ సిమెంట్ పచ్చబట్ల రామచంద్రయ్య సహకారంతో టిఫిన్, భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో బండి ధనుంజయ రెడ్డి, జి. చంద్రశేఖర్, కాటూరి శ్రీనివాసులు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 15,**

పట్టణ శాఖ గ్రంథాలయంలో శుక్రవారం 79వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విశ్రాంత ఉద్యోగులతో కలిసి గ్రంధాలయ అధికారి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రంధాల అధికారి మాట్లాడుతూ.. స్వాతంత్ర వీరులను మనం ఎన్నడు మర్చిపోకూడదని ప్రతి పౌరుడు దేశం పట్ల సమాజం పట్ల బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని దేశభక్తుని పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షులు గురురాజా రావు,వీరభద్ర గౌడ్, మోహన్,నందగోపాల్, ఉమాపతి నాయుడు పురప్రజలు పాల్గొన్నారు.

**ఉప్పు మరియు రంగులతో జాతీయజెండా**

పలమనేరు పట్టణం రెక్కమాను సర్కిల్లో తెలుగుదేశంపార్టీ యువ నాయకులు లోకేష్ ఆచారి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లోకేష్ ఆచారి సర్కిల్ నందు ఉప్పు మరియు రంగులు మేళవించి భారీ జాతీయ జెండాను నమూనాను చిత్రీకరించారు.చిత్రాన్ని చూసిన పలువురు ఆయనను అభినందించారు.

## స్వాతంత్రోద్యమంలో ముస్లిం మహనీయుల త్యాగాలు మరువరానివి - నాయకులు ఫయాజ్

**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 15:**

దేశ స్వాతంత్ర్యం కోసం ముస్లిం మహనీయులు చేసిన త్యాగాలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డాయని తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగ అధ్యక్షులు నాయకులు ఫయాజ్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుబాష్ చంద్రబోస్ వంటి నేతలతో పాటు మౌలానా అబుల్ కలాం ఆజాద్, ఉస్మాన్ అలీ ఖాన్, అష్ఫాఖ్ ఉల్లాఖాన్, మౌలానా మహ్మద్ అలీ జౌహర్, ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ వంటి అనేకమంది ముస్లిం నేతలు దేశ స్వాతంత్ర్య యజ్ఞంలో తమ ప్రాణాలు అర్పించారు అని గుర్తుచేశారు. ఖిలాఫత్ ఉద్యమం, అసహకార ఉద్యమం, స్వదేశీ ఉద్యమం, భారత విభజనకు వ్యతిరేకంగా జరిగిన అహింసా పోరాటాల్లో ముస్లిం నాయకుల సాహసస్ఫూర్తి అపారమని తెలిపారు. ఈ త్యాగాలు కొత్త తరాలకు దేశభక్తి స్ఫూర్తినిస్తాయి. స్వాతంత్ర్యాన్ని కాపాడటం మనందరి



బాధ్యత అని నాయకుల ఫయాజ్ పిలుపునిచ్చారు.

## సూపరింటెండెంట్ డాక్టర్ షరీనాకు ఉత్తమ సేవా పురస్కారం



**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 15**

గూడూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనాకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని షరీనా అందుకున్నారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న విశిష్ట సేవలు, గర్భవతులకు కాన్పులు, ఆపేరేషన్లు చేయడంతో పాటు ఓపి చూడడం, హాస్పిటల్ సూపరింటెండెంట్ గా చక్కగా బాధ్యతలు నిర్వహించడం వంటి విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు డాక్టర్ షరీనా సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ షరీనా కి ఉత్తమ సేవా పురస్కారం అందించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత డాక్టర్ షేక్ షరీనా మాట్లాడుతూ ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. మరింత ఉత్సాహంతో పేదలకు సేవ చేస్తానన్నారు. తన సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం అందించిన జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గూడూరు ఏరియా ఆస్పత్రి వైద్యులు, నర్సులు, సిబ్బంది, స్నేహితులు, సన్నిహితులు ఉత్తమ సేవా పురస్కార గ్రహీత డాక్టర్ షరీనాకు శుభాకాంక్షలు తెలిపారు.

## దర్గా కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 15**

గూడూరు పట్టణంలో దర్గా కమిటీ ఆధ్వర్యంలో దర్గా ఆవరణలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు షేక్.రియాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం మన పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేసి అందించిన అమూల్యమైన వరం. దీన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. యువత దేశభక్తి, ఐకమత్యం, స్నేహభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, రియాజ్ , ఇలియాస్, షబ్బీర్ యస్దాని షాకీర్, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొని దేశభక్తి గీతాలు ఆలపించారు. పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేసి, కార్యక్రమాన్ని ముగించారు.

## పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కావలి : పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 16**

భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కావలి పట్టణంలో అత్యంత వైభవోపేతంగా జరిగాయి. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ముఖ్యంగా తహసిల్దార్, ఎంపీడీవో, వెలుగు, ఇరిగేషన్, విద్యాశాఖ, హౌసింగ్, వ్యవసాయ శాఖ, పోలీస్ స్టేషన్, రెడ్ క్రాస్, ఐసిడిఎస్, కార్యాలయాలతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల ఉన్నతాధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశాభివృద్ధిలో పౌరులందరి భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పి శ్రావణ్ కుమార్, ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి, ఎంఈఓ లు బండి గోవిందయ్య, వెంకటసుబ్బయ్య, వ్యవసాయ శాఖ ఏడి సిహెచ్ నాగరాజు, ఏపీఎం పివి కృష్ణారావు, మరియు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఈద్గా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 15**

గూడూరు పట్టణంలోని ఈద్గా యూత్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి తో ఉత్సాహంతో జరిగాయి. కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులు అర్పించారు. షేక్ షబ్బీర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం మనకు సులభం గా రాలేదని, అనేక మంది ప్రాణత్యాగాల ఫలితమే నేడు మనం స్వేచ్ఛా జీవనం సాగిస్తున్నామనీ, ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం, దేశ అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని అన్నారు. ఈ వేడుకల్లో కమిటీ సభ్యులు, నయీం, యస్దాని , ఖాదర్, జాకిర్,షాకిర్ స్థానిక పెద్దలు, విద్యార్థులు పాల్గొని దేశభక్తి నినాదాలు చేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

## సూపర్ సిక్స్ హామీ అమలు

**మహిళలకు ఉచిత బస్సు సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్**



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 15**

ప్రజల సంక్షేమమే తన రాజకీయ ప్రయాణానికి మూలం అని మరోసారి నిరూపిస్తూ, గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఉచిత బస్సు సేవలను ప్రారంభించారు. పట్టణంలో వృద్ధులు, విద్యార్థులు, మహిళలు మరియు కూలీ వర్గానికి ప్రయాణ సౌలభ్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రజలు కోరితే నేను చేయలేని పని లేదు గూడూరు ప్రజల సౌకర్యం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తాను అని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఎమ్మెల్యే నిర్ణయాన్ని అభినందించారు.

## ఉత్తమ సేవలకు గాను యువశాస్త్రవేత్త పవన్‌కు సేవాపురస్కారం



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 15**

పలమనేరు నియోజకవర్గానికి చెందిన ప్రముఖ యువ శాస్త్రవేత్త పవన్ కుమార్ తన ప్రయోగాలకు గాను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారం అందించి అభినందించారు.శుక్రవారం చిత్తూరు జిల్లా కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ ఈ పురస్కారం అందించారు.ఈసందర్భంగా పురస్కార గ్రహీత పవన్ మాట్లాడుతూ.. ఈ పురస్కారం అందుకొన్నందుకు ఎంతో ఆనందంగా ఉందని,అలాగే తన ఆవిష్కరణలు మరింత ఉత్సాహంగా నిర్వహించడానికి తన పరిధిని విస్తరించే ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే గంగవరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి కలగటూరు సచివాలయం నందు పనిచేయుచున్న వైద్య ఆరోగ్యశాఖ ఆశ కార్యకర్త సుమిత్రకు ఉత్తమ ఆశగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.ఈసందర్భంగా మండల వైద్యులు శ్రీనివాసులు మరియు సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## వి.ఎస్.యూకు జిల్లాస్థాయి గుర్తింపు



**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 15**

నెల్లూర్ పెరట్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి జిల్లాస్థాయి గుర్తింపు లభించింది. విద్యారంగంలో విశిష్ట సేవలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్రను గుర్తిస్తూ జిల్లా పురపాలక మంత్రివర్యులు పొంగూరు నారాయణ, కలెక్టర్ ఓ. ఆనంద్, జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సమక్షంలో విశ్వవిద్యాలయానికి చెందిన అధ్యాపకులు ఆచార్య సుజా ఎస్. నాయక్, డాక్టర్ వి. శైలజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. సుశీల, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ జి. సుజయ్ కుమార్‌లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యా లయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు విశ్వవిద్యాలయ ప్రతిష్టను పెంపొందించినందుకు సిబ్బందిని అభినందించారు.

## టిడిపిలో చేరిన జనిగర్ల మహేంద్ర యాదవ్

**పార్టీ కండువా కప్పుతున్న ఎంపీ వేమిరెడ్డి.**

**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 16**

కావలి పట్టణానికి చెందిన పలువురు వైసిపి ముఖ్య నాయకులు శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ తోట శ్రీహరి, 3వ వార్డు మాజీ కౌన్సిలర్ సమాధి రవి, పల్లపు కొండలు, కస్య మల్లికార్జున, మామిడాల మధుమోహన్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. కావలి మున్సిపాలిటీలో 40 కి 40 వార్డు స్థానాలు గెలిచి కావలి మున్సిపాలిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి బహుమతిగా ఇచ్చే విధంగా కృషి చేద్దామని వారికి తెలిపారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే వారికి తెలిపారు.



# అట్టహాసంగా స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

## మహిళలతో ఉచిత బస్సులో కావలి నుంచి తుమ్మలపెంట గ్రామం వరకు ప్రయాణం చేసిన ఎమ్మెల్యే.







**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 16**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన స్రి శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కావలి ఆర్టీసీ బస్టాండ్ నందు స్థానిక శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి జండా ఊపి ప్రారంభించారు. మహిళలతో ఉచిత బస్సులో కావలి నుంచి తుమ్మలపెంట గ్రామం వరకు ఎమ్మెల్యే ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న అటు సంక్షేమాన్ని, ఇటు అభివృద్ధిని సమపాళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతిపక్షాలు సూపర్ సిక్స్ పథకాలపై హేళన చేస్తున్న చంద్రబాబు నాయుడు మాత్రం ఇచ్చిన ప్రతి ఒక్క హామీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. కావలి డిపో పరిధిలో 5 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తారు అని అందులో మహిళలు 40 శాతం ప్రయాణం చేస్తారు అన్నారు. వారి అందరికి ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణం చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ డి ఆదినారాయణ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, ఎఎంసి ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మహిళ లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై అవగాహన కల్పిస్తూ సాగిన శకటాల ప్రదర్శన

**మొదటి బహుమతి అందుకున్న వ్యవసాయ శాఖ శకటం**



**చిత్తూరు,పెన్ పవర్, ఆగస్టు 15:**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం డిటిసి పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై అవగాహన కల్పిస్తూ శకటాల ప్రదర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ద్వారా మిస్ట్ బుల్లెట్,మిస్ట్ జీపు,ఐ ఆర్ బి బోట్,రెస్క్యూ టెండర్ వాహన శకటాలు ప్రదర్శించారు. తదుపరి వ్యవసాయ శాఖ ద్వారా ప్రకృతి మరియు సమీకృత వ్యవసాయ శకటం, వైద్య ఆరోగ్య శాఖ వారి డిజిటల్ నెర్వ్ సెంటర్, 104, తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్, 108, ఐసిటిసి శకటాలు, అటవీ శాఖ శకటం, తల్లికివందనం,సర్వేపల్లి రాధకృష్ణన్ విద్యార్థి మిత్ర,మెగా పిటిఎం పై అవగాహన కల్పిస్తూ విద్యాశాఖ శకటాలు ప్రదర్శించారు.శకటాల ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వ్యవసాయ శాఖ శకటానికి మొదటి బహుమతి, విద్యా శాఖ శకటానికి రెండవ బహుమతి ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు.

## స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**చిత్తూరు,పెన్ పవర్, ఆగస్టు 15**

స్త్రీశక్తి పథకం కింద ఆర్టిసి బస్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని శుక్రవారం సాయంత్రం చిత్తూరు పట్టణం ఏ పి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ లో రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఉచిత బస్సులో కాణిపాకంకు బయలుదేరి వెళ్లి పూజాకార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ..ఉచిత బస్సుపథకం మహిళలకు వరంగా పేర్కొన్నారు.పల్లె వెలుగు,అల్ట్రా పల్లెవెలుగు,సిటి ఆర్డినరీ,ఎక్స్‌ప్రెస్,మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. జిల్లా పరిధి దాటి రాష్ట్రంలోని ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించ వచ్చునని చెప్పారు.ప్రయాణ పరిధిని రాష్ట్ర మంతటికీ వర్తింపజేయడంతో సుదూర ప్రాంతాల్లోని బంధువుల ఇళ్లకు, ప్రముఖ దేవాలయాలకు, ఆధ్యాత్మిక కేంద్రాలకు టిక్కెట్ తీయకుండా ప్రయాణం చేయవచ్చని వివరించారు.ఉచిత బస్సుల్లో ప్రయాణం చేసే మహిళలు తమ గుర్తింపు కార్డులను తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాల్సి ఉంటుందన్నారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారై ఉండాలనీ,ఆధార్ కార్డు గాని,రేషన్ కార్డు గాని, ఓటర్ గుర్తింపు కార్డు గాని కండక్టర్ కు చూపాలన్నారు.ఉచిత బస్సుల్లో ప్రయాణించే మహిళలకు కండక్టర్ స్త్రీ శక్తి పేరుతో ఉన్న 0ధర టిక్కెట్‌ను ఇస్తారని తెలిపారు.ఉచిత ప్రయాణముతో రద్దీ పెరగనున్న దృష్ట్యా కాంప్లెక్స్‌ల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్టీసీ అధికారులు చర్యలు



చేపట్టారని అన్నారు.తాగునీటి సదుపాయాల పెంపు, ఫ్యాన్‌ల ఏర్పాటుపై దృష్టి సారించారని వివరించారు. ఆర్టీసీ బస్టాండ్లలో మహిళా ప్రయాణికుల సౌకర్య కోసం అదన సౌకర్యాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చిత్తూరులో రెండు ఆర్ఓ ప్లాంట్లు,నగరపాలిక సమన్వయముతో రెండు తాత్కాలిక మరుగుదొడ్లు,మహిళల కోసం పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేశామనీ,బేబీ ఫీడింగ్ కేంద్రాన్ని కూడా సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సుమిత్ కుమార్,చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు,చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్,చూడా ఛైర్మన్ కఠారి హేమలత, నగర మేయర్ అముద, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్ళగా కూటమి ప్రభుత్వ పాలన -ఎమ్మెల్యే ఆనందబాబు





**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ ఆగస్టు, 15**

సమాజంలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రమేనని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం వేమూరులో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల సృష్టికర్త చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు.అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీల వరకు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికే ఐదు పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం నేటి నుంచి అమల్లోకి వస్తుందన్నారు.రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా జెండా ఊపి ఉచిత బస్సు ను ప్రారంభించారు. అనంతరం బస్సులో వెల్లటూరు వరకు ప్రయాణం చేశారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు లో మోటూరు పుణ్య శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక బస్టాండ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ వేలకోట్ల రూపాయలు అప్పులు ఉన్నప్పటికీ 2047 విజన్తో చంద్రబాబు నాయుడు పరిపాలన ముందుకు సాగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అరాచక పాలన సాగిందని మహిళలపై అనేక దాడులు జరిగాయని ఆయన గుర్తు చేశారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి,పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, నియోజకవర్గ పరిశీలకులు వంగా సామిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, తమ్మా శివారెడ్డి,వాకా ఆనంద శేషుబాబు, మైనేని మురళీకృష్ణ, డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్, భట్టిప్రోలు ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, భట్టిప్రోలు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులున్నారు.

## వేద స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 15**

చిలకలూరిపేట: పట్టణంలోని వేద పాఠశాల నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు 'వందేమాతరం' గీతంతో ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రిన్సిపల్ డేనియల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ఎన్సిసి విద్యార్థులు చేసిన కవాతులు, విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే, విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో చేసిన ఉపన్యాసాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ గిరి పెర్సీస్వరూప్ మాట్లాడుతూ, నేటి స్వాతంత్ర్యం ఎంతోమంది వీరుల త్యాగఫలం అని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడం మనందరి కర్తవ్యం అని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి స్వాతంత్ర్య దినోత్సవ గొప్పతనాన్ని వివరిస్తూ, దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వీరులను మనం ఎప్పటికీ మరువకూడదని, వారి జీవితాలు మనకు ఆదర్శం కావాలని తెలిపారు.ఆపరేషన్స్ హెడ్ జోసెఫ్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించడం ద్వారా దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, తద్వారా స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు నెరవేరుతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డేనియల్ తమ ప్రసంగంలో, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి ఎందరో నాయకుల కృషి ఫలితమే మన స్వాతంత్ర్యం అని గుర్తు చేశారు. వారి ఆశయాలకు అనుగుణంగా దేశ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత నేటి విద్యార్థులదేనని, 'సత్యమేవ జయతే' అనే వేదోక్తిని ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం 'జనగణమన' గీతంతో ముగిసింది. అనంతరం విద్యార్థులందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ డేనియల్, ఆపరేషన్స్ హెడ్ జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ, ఎన్సీసీ కేర్‌టేకర్ పార్థసారథి, వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్సై

**వేటపాలెం ,పెన్ పవర్ ,ఆగస్టు 15**

ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిందని వేటపాలెం ఎస్సై జనార్ధన్ తెలిపారు. వేటపాలెం పోలీస్ స్టేషన్ లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి ఎస్సై జనార్ధన్ పూలమాల వేసి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



